### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:138

# మంచి ఒప్పుకోలు

## (The Good Confession)

1 తిమోతి 6:12, "విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుము. నిత్యజీవమును చేపట్టుము, దాని పొందుటకు నీవు పిలువబడే అనేక సాక్షుల ఎదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి".

ఈ ఘడియకు పంపబడిన దేవుని ప్రవక్త దీనిని గురించి ఏమిచెప్పాడో ఆలోచిద్దాము.

ఇప్పుడు గుర్తుంచకోండి, ప్రతి విమోచన దీవెన ముందే కొనుగోలు చేయబడియున్నది. దానికి వెల చెల్లించబడినది. దానిని నీవు ఎన్నడైనా పొందగలిగే ఒకే ఒక మార్గమున్నది. అది దానిని నమ్మి దానిని అంగీకరించుటయే. మన ఒప్పుకోలుకు ఆయన ప్రధానయాజకుడై యున్నాడు. (హెబ్రీ 4:14–16, 38:1–6), హెబ్రీమాట ఈ విధముగా చెప్పుచున్నది. నీ బహిరంగమైన ఒప్పుకోలుకు ఆయన ప్రధాన యాజకుడై యున్నాడు. నిజానికి ఒప్పుకొనుట మరియు బహిరంగముగా ఒప్పుకొనుట ఒకే విషయమైయున్నది. మన ఒప్పుకోలుకు ఆయన ప్రధాన యాజకుడై యున్నాడు. అందుచేత, ఆయన మన కొరకు దానిని చేసియున్నాడని. మనము ఒప్పుకొను వరకు, ఆయన మనకు ఏదియూ చేయలేదు. తరువాత దానిని మనము ఒప్పుకొనినప్పుడు, ఆయన మన ప్రధాన యాజకుడైయున్నాడు. మన మధ్యవర్తిగా మనము ఒప్పుకొనిన దానిమీద పని చేసే దానిని సరిచేయును. కాబట్టి ఈరాత్రి దేవునియందు నమ్మకముతో, ఆయన కృపాకరములను బట్టి ఆయన సమృద్ధియైన కృపను మనకు అనుగ్రహించును గాక ఇప్పుడు గుర్తించుకోండి. నీవు దానిని తప్పక నమ్మవలసియున్నది.

ఒక పాపి వేదిక యొద్దకు వచ్చును. 14 సం॥ల వయస్సుగల ఒక యవ్వనస్థుడు, యవ్వనురాలు, నీ ఆహారమును వారు ఇక్కడకు తెస్తారు. మరియు 90 సం.ఎలు వచ్చువరకు నీవు దేవునికి మొఱ్ఱపెడతావు, నీవు ఎన్నడూ రక్షించబడలేవు. ఆయన నీ కొరకు ఏమి చేసియున్నాడో, నీవు దానిని మొదట నమ్మవలసియున్నది. చూశారా? నీకై నీవు దానిని అంగీకరించవలసియున్నది. నీవు దానిని అంగీకిరంచినప్పుడు అప్పుడు ఆయన ఏ ఒప్పుకోలుపై అనగా నీవు నమ్మినదానిపై విజ్ఞాపన చేయు ప్రధాన యాజకుడు మరియు మధ్యవర్తియై యున్నాడు.

ఆయన మనకొరకు ఏమి చేసియున్నాడో, దానిని మనము మొదట ఒప్పుకొను వరకు ఆయన ఏమియూ చేయలేదు. చూశారా, నీవు బలిపీఠము నొద్దకుదిగి రాత్రంతయూ ప్రార్ధన

చేసినను, ఆయన నిన్ను క్షమించియున్నాడని నమ్మువరకు అది రవ్వంత కూడా నీకు మేలు చేయదు. అప్పుడు నీవు లేచి నిలబడతావు. నీవు ఎంత విశ్వాసమును కలిగియున్నావో నీవు అక్కడే వున్నావు... ఒకప్పుడు నీవు పాపము అను మురికిలో ఇక్కడ జీవించియున్నావు. ఇప్పుడు మార్పు చెందిన యవ్వనస్థులారా, మీరు రక్షించబడ్డారని ఇప్పుడు మీరు నమ్మియున్నారు. కదా! అప్పుడు నీవు లేపబడియున్నావు. నీవు కొంచెం పైకి లేపబడియున్నావు. అది ఏమి చేసినది? నీ విశ్వాసము. కారణము నీవు ఒక క్రైస్తవుడవని నీవు ఇప్పుడు నమ్మియున్నావు. అప్పుడు నీవు వాటికి పైగా జీవిస్తావు. చూశారా? ఇప్పుడు నీవు కొంచెం పైకి లేపబడవలసియున్నచో, కొంచె ఎక్కువ విశ్వాసమును కలిగియుండుము. విశ్వాసము పరిమితిలేనిదై యుండును. విశ్వసించుచూ ముందుకు సాగుము...

మంచిది, ఓ అసాధ్యమైనది యధార్థముగా మారుతుంది. నమ్మువారికి సమస్తమూ సాధ్యమే (మార్కు 11:22-24). అది నిజము. 'నీవు కొండను చూచి ఎత్తబడుము అని చెప్పి. నీ హృదయములో సందేహించకుండా, నీవు చెప్పినది జరుగునని నమ్మిన ఎడల, నీవు చెప్పినది జరుగును'.

ఇప్పుడు ఈ 70 మందిని గమనించండి. కారణము వారు నమ్మినది సరియైనదని సమ్మతించనందున వారు నడుచుకుని వెళ్ళిపోయారు (యోహాను 6:60-66, లూకా 10:17- 20).

మనకు ఏతలంపు వచ్చుటలేదు. అదే ఆయన చెప్పాడు. మీ స్వంత ఆలోచనను మీరు తిరస్కరించండి. ఆయన చెప్పిన దానినే కేవలము మీరు చెప్పండి. అది నిజమైన ఒప్పుకోలుయైయున్నది. 'ఒప్పుకోలు' అనగా 'ఆయన చెప్పిన దానినే చేయుట'. ఫలానా సంగతి జరిగినదని నేను ఒప్పుకొన్నట్లయితే, అక్కడ జరిగిన ఆసంగతినే నేను చెబుతాను. నిజమైన ఒప్పుకోలు అనగా అదే. మరియు మన ఒప్పుకోలుకు ఆయన ప్రధాన యాజకుడైయున్నాడు. దేవుడు చెప్పిన దానినే మరలా మనం చెప్పటం. చూశారా, దానిని అది సరిచేస్తుంది. కారణము నీవు దేవుని వాక్యమునే మరలా చెప్పుచున్నావు.

నీవు నీస్వంత తలంపును వాడుట లేదు. మనము ఆయన తలపులను వాడుచున్నాము. 'క్రీస్తు యేసునకు కలిగిన ఈమనస్సును మీరునూ కలిగియుందురి'. (ఫిలిప్పీ 2:1-11). చూశారా? ఆయన ఆలోచించినట్లుగా ఆలోచించుట ఆయన చెప్పినట్లుగా చెప్పటం. 'ఒప్పుకోలు అనగా 'చెప్పిన దానినే చెప్పుట' ఒప్పుకోలు అనగా దానినే ఒప్పుకొనుట, చెప్పిన దానినే చెప్పుట, అప్పుడు నీ స్వంత మానసికమైన అభిప్రాయమును ఒప్పుకొనవద్దు. తిరిగి జన్మించుము మరియు ఆయన వాక్యమగు ఒప్పుకొనుము. ఆయన ఏమి చెప్పాడో దానిని ఒప్పుకొనుము. అదే ఒప్పుకోలు. 'ఆయన పొందిన దెబ్బల చేత మీరు స్వస్థత నొందితిరి'. అని చెప్పుము. (యెషమ 53:4-5)

ఆయన పొందిన దెబ్బల చేత. ఆయన గాయముల ద్వారా నేను హక్కును కలిగియున్నాను. ఇప్పుడే, రక్షణ కొరకు నాకు హక్కు వున్నది. పరిశు ద్ధాత్మ కొరకు నాకు హక్కు ఉన్నది. దానిని నాకు ఆయన వాగ్దానము చేశాడు. 'అది మీలోనూ మీ పిల్లలోనూ వున్నది. మరియు దూరస్థులందరికి మన ప్రభువైన దేవుడు తన యొద్దకు పిలిచిన వారి కందరికిని చెందును (అ?కా? 2:37-41) నేను దానిని నమ్ముచున్నాను. అది ఏతరము వారికైననూ సరే.

ఆ ప్రజలను బట్టి నాకెంతో ఆశ్చర్యము. స్వస్థతా కూటములలో నేను వారిని కనుగొన్నాను. పూర్ణమైన గ్రుడ్డివారుగా ప్రజలు వేదిక యొద్దకు వచ్చుట నేను చూశాను. మరియు ప్రార్ధించబడిన తరువాత స్వస్థత పొంది, తమ బైబిలును తీసుకొని, బైబిలును చదివి, దేవుని స్తుతించుచూ నడుచుకుని వెళ్ళుట నేను చూశాను. తరువాత ఆరు నెలలకు వారిని కలుసుకున్నప్పుడు. మొదట వారు గ్రుడ్డివారిగా వున్నప్పుడు ఎలా వున్నారో అంతే గ్రుడ్డివారుగా వున్నారు.

ఇప్పుడు, దైవిక స్వస్థత కూడా నీ విశ్వాసమంత బలమైనది నీ విశ్వాసము ఎంత వరకు ఉంటుందో అది అంతవరకు వుంటుంది.

నీ విశ్వాసము ఎక్కడ నిలబడియున్నదో, దానిమీద ఆధారపడియున్నది. నీ ఒప్పుకోలు బాగున్నంతవరకు నీరక్షణ కూడా బాగుంటుంది. కానీ నీ ఒప్పుకోలు ఆగిపోయినప్పుడు, అప్పుడే నీ రక్షణ కూడా వెడలిపోయినది. ఏలయనగా ఆయన ఒక ప్రధాన యాజకుడుగా దేవుని యొక్క కుడి పార్శ్వమున కూర్చుని, నీవు ఒప్పుకొనిన దానిపై విజ్ఞాపనలు చేయుచున్నాడు. అదే జరుగుతుంది.

ఇప్పుడు స్నేహితులారా, అది ఏమిటో ఇక్కడే వున్నది. చూశార మీరు దానిని గ్రహించచినట్లయితే, నీవు ఒక క్రైస్తవుడవైయున్నావు. కారణము నీవు ఒక క్రైస్తవుడవని నమ్మియున్నావు. మరియి అదంతా పరిష్కారమై పోయినది. కారణము ఆయన ప్రధానయాజకుడై యున్నాడు. ఇప్పుడు గమనించండి, నీ ఒప్పుకోలుకు ఆయన ప్రధాన యాజకుడైయున్నాడు. నాభావము గ్రహించారా? నీవు ఏమైయున్నావని ఒప్పుకొంటావో, నీవు అదేయై యుంటావు. ఏ మనిషియైనా ఎన్నడూ తాను నమ్మిజీవించుచున్న దానికంటే ఇంకా ముందుకు, లేక ఎత్తు ఎన్నడూ జీవించలేదు.

ఎల్లప్పుడు త్రాగుడును గురించి మాట్లాడుచున్న ఒక మనిషిని మీరు తీసుకోండి. అతడు త్రాగుడును గూర్చి మాట్లాడుతాడు, త్రాగుడును గూర్చి ఆలోచిస్తాడు. ఆ జాబితాలోనికే అతడు తిన్నగా దిగిపోతాడు. ఒక త్రాగుబోతుగా మారతాడు. అసభ్యమైన వాటి గురించి ఆలోచించే ఒక మనిషి, అతడు అసభ్యమైన వాటివైపు చూస్తాడు. అతడు అసభ్యమైన వాటి గురించి ఆలోచిస్తాడు, అసభ్యమైన వాటిని చదువుతాడు.

నీవు ఏమైయున్నానని ఒప్పుకొంటావో, దానికంటే ఎన్నడూ నీవు వున్నతముగా జీవించలేవు. నిన్ను రక్షించునది నీ ఒప్పుకోలు మాత్రమే, మనుష్యుల ఎదుట నన్ను..... ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న తండ్రి ఎదుట నేను వానిని ఒప్పుకొందును (మత్తయి 10:32-34) నీవు రోగివని చెప్పినప్పుడు, నీవు రోగివే, ఇప్పుడు నేను క్రైస్తవ సైన్సును భోధించుటలేదు. దేవుని శక్తిని నేను భోదించుచున్నాను. మరియు పరిశు ద్ధాత్మ దానికి సాక్ష్యమిచ్చుచున్నది. చూశారా?

కాని, అది ఏమిటో ఇక్కడ వున్నది. నీవు ఆయనను అంగీకరిస్తావు. కారణము ఆయన నిన్ను రక్షించాడని అనుభూతిని నీవు కలిగియున్నావు. మరియు నీవు వెళ్ళి దానిని గూర్చి ప్రజలకు చెపుతూ సాక్ష్యమిస్తావు, మరియు నీసాక్ష్యమును నమ్ముచున్నావు. అది నీతిని కలిగించును. స్వస్థత కూడా అదే కార్యము చేయును.

ఆయన వాక్యము మాత్రమే కాదు, కానీ తన స్వంత వాక్యమునకు ప్రధాన యాజకుడై యున్నాడు. దానిని మనము ఎలా అనుమానించగలము. మనము అడిగినది. పొందియున్నామని నమ్మకుండా మనము ఎలా ఆయన యొద్దకు నడువగలము? ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు, మరియు వాక్యమునకు విజ్ఞాపన కర్తయైయున్నాడు. ప్రపంచ ప్రాణాధారమైనది (%రూా+రూా%) వాక్యముగా మారినది. అదే శరీరము వాక్యమైయున్నది. మహిమకు చేర్చుకొనబడినది. మరియు ఇప్పుడు ప్రధానయాజకుడు, తన వాక్యమునకు తానే విజ్ఞాపన చేయుచున్నాడు.

ఇప్పుడు గుర్తుంచుకోండి, అది నీవు ఎంతో ఏడ్చావు అని కాదు, అది నీవు ఎంత పశ్చాత్తాపపడ్డావని కాదు, అది నీవు దేవునికి ఎంత దగ్గరగా మొర్రపెట్టావు అని కాదు. అది నీవు ఎంత యధార్ధముగా వున్నావని కాదు. అది నీవు ఆయన యొద్దకు వచ్చినప్పుడు ఎంత విశ్వాసమును కలిగియున్నావు అనదే. నీ ప్రార్ధన యోగ్యతపై ఆయన నిన్ను రక్షించడు. నీవిశ్వాసము అను యోగ్యతలపై ఆయన నిన్ను రక్షించును. విశ్వాసమును బట్టి కృపద్వారా మీరు రక్షించబడియున్నారు (ఎఫెసీ. 2:8-9).

నీవు పాపినని గుర్తిస్తూ బలిపీఠము యొద్దకు వస్తావు. మరియు నీ పాపముల విషయమై దుఖపడతావు. నీవు చేసిన దానిని బట్టి పశ్చాత్తాప పడతావు. మరియు నీవు అక్కడ నిలచి ఒక వారం రోజులు మొర్రపెడతావు. నీవు రక్షించబడినావని నీ హృదయములో నమ్మువరకు, అది నిన్ను ఎన్నడూ రక్షించదు. అది నిజమేనా? తరువాత నీవు దానిని ఒప్పుకొంటావు.

ఇప్పుడు నీవు దానిని ఒప్పుకొను వరకు ఆయన నీ కొరకు ఏదియు చేయలేదు. అది నిజమేనా? కారణము ఆయన నీ ఒప్పుకోలుకు ప్రధాన యాజకుడైయున్నాడు. ఆయన ఏమియూ చేయలేదు.. 'మనుష్యుల ఎదుట నన్ను ఒప్పుకొనుము. నాతండ్రి ఎదుట నేను మిమ్మును ఒప్పుకొంటాను'. అది సరియేనా? నీకొరకు నేను ఇక్కడ ఏమి

చేశానని నీవు చెపుతావో, నీగురించి తండ్రికి నేను ఏమి చేశానో అదే చెప్పుతాను'. ఆయన ప్రధాన యాజకుడైయున్నాడు. యవ్వనస్థుడా, నీకు అది అర్థమైనదా? నీ ఒప్పుకోలుకు ప్రధాన యాజకుడు.

ఇప్పుడు ఆయన నీ ఒప్పుకోలుపై విజ్ఞాపన చేయుటకు, ఇక్కడ కూర్చునియున్నాడు. మరియు విమోచనా దీవెనలతో ఆయన నా కొరకు ఏమి చేసినా, దానిని ఒప్పుకొనుటకు నాకు హక్కువున్నది. అక్కడే నీవు వున్నావు.

విమోచనా దీవెనలు అనగా ఏమిటి? మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను. ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది' (1 పేతురు 2:24). అది నిజమేనా? అది ప్రతి విశ్వాసి యొక్క స్వాస్థ్యము అది నాది.

అలాగైతే ఒప్పుకోండి. ఏమిటి? ఆయన పొందిన దెబ్బలచేత నేను స్వస్థతనొందితిని, ఆయన కృపద్వారా నేను రక్షించబడితిని, ఆయన వాగ్దానమును బట్టి నేను లోబడుచున్నాను, నేను పరిశుద్ధాత్మతో నింపబడెదను (అ?కా? 5:32). అక్కడే నీవున్నావు. ఆయన తన వాక్యమును నెరవేర్చునని నీవు ఒప్పించబడినచో, కానీ మొదటిగా నీవు ఒప్పించబడాలి.

మరియు దేవుని సర్వాంగ కవచము సహజాతీతమైనది. దేవుని కవచమనగా ఏమిటి? ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచితనము, సాత్వికము, దయాళత్వము, సహనము, విశ్వాసము (గలతీ 5:22-23) కాబట్టి సహజమైన పని అంతయు క్రీస్తు యొక్క అర్పణగా ముగించబడినది. మనము కేవలము దానిని నమ్ముదుము. అది విశ్వాసము ద్వారా. నీవు ఏమియూ చూడవలసిన పనిలేదు, నీవు దానిని నమ్మవలసియున్నది. 'మీరు దానిని స్పృశించుచున్నారా? అని యేసు ఎన్నడూ చెప్పలేదు. ఆయన అన్నడు. 'దానిని నమ్ముచున్నావా"? దానిని నీవు నమ్ముచున్నావా?.

"నా సహోదరులారా! ఒక మనిషి తనకు విశ్వాసమున్నదని చెప్పి, దాని క్రియలు లేనిచో దానివలన ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసము అతన్ని రక్షించునా"? (యాకోబు 2:14) అది రక్షించలేదు. నీవు నమ్మినట్లయితే దేవుడు నిన్ను రక్షిస్తాడు. నీవు దానిని నమ్మవలసియున్నది, తరువాత ఆయన దానిని చేసియున్నాడని నీవు ఒప్పుకోవలియున్నది. అది రాకమునుపు... మరియు అప్పుడు అది నీతిని కలుగజేయును.

***References:***


1. యేసును రంగం మీదకు పిలుచారు. (64-3) పేరా. 5-6, 16
2. కృపావర్తమానము. పేరా. 177

3. మూడు రకముల విశ్వాసులు
4. క్రీస్తు (55-0221) పేరా. 49
5. క్రీస్తులో దించబడిన జీవము (55- పేరా, 20-23
6. పరిచర్య విశదీకరించబడెను. (50-0711) పేరా. 55
7. ఇది నీవు నమ్ముచున్నావా?
8. గొప్ప బలవంతుడైన జయశాలి. (57-0421వీ) పేరా. 27
9. ఆత్మయొక్క ప్రత్యక్షత (51-0717) పేరా. 19.
10. ఒప్పించెను అపుడు బాధ్యత కలిగెను. (62-0610జు) పేజి 27.
11. దేవుడు ఆయన వాక్యమును కాపాడుకొనును. పేరా. 57.
12. నా ఆజ్ఞ (51-0505) పేరా. 35.